

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 20 డిసెంబర్ 2025 పేజీలు 8


## ఎదుగుదలకు అడ్డంకి ఏంటట?

- ప్రభుత్వ నెగిటివిటా?
- స్థానికు నేతల వైఫల్యమా?



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, సూర్య న్యూస్:** నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మధ్య అసెంబ్లీ పోరుగడిచి రెండు సంవత్సరాలు పూర్తయిన అధికార కాంగ్రెస్ బలం పెంచు కోలేకపోవడం బి ఆర్ ఎస్ వన్నె తగ్గకపోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నాయకత్వం అధికారం లాంటి అన్ని హంగులున్న కాంగ్రెస్ ను దారి తెన్ను లేదనుకుంటున్న బిఆర్ఎస్ తొడ కొట్టి బరిలో నువ్వా నేనా అన్నట్టు నిలబడటం చూస్తే రానున్న ఎంపీటీసీ ,జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో ప్రభావం చూపే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా బలం పెంచుకోకపోవడానికి బిఆర్ఎస్ చుక్కాని లేని నావలా మారినప్పటికీ బలహీన పడకపోవడానికి కారణాలు ఏంటి అన్న విషయంలో ఇరు పార్టీలతో పాటు పొలిటికల్ కారిడార్ లో ఆసక్తికరమైన చర్చ కొనసాగుతుంది. ఈ విషయంలో అధికార కాంగ్రెస్ విషయానికి వస్తే ప్రభుత్వ పాలన నెగిటివ్ ఏ మేరకు ఉంది, స్థానిక నేతల వైఫల్యాలు ఏంటన్న విషయం కూడా చర్చనీ అంశంగా మారింది. ఎన్నికలవేళ కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలు అమలు కాకపోవడం అమలైన విషయాలను సామాన్య ప్రజలకు చేరవేయడంలో, అమలు కాని వాగ్దానాల గురించి నెరవేరుస్తామన్న విశ్వాసం కల్పించడంలో ప్రభుత్వపరంగా విఫలమయ్యారన్న వాదన వినిపిస్తుంది. ఇక స్థానిక విషయానికి వస్తే ఎమ్మెల్సీ ఎమ్మెల్యేల వైఫల్యం కు ఉందన్న టాక్ కూడా వినిపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు తెలకపల్లి మండలం భారీ మెజారిటీ ఇవ్వగా సర్పంచ్ ఎన్నికల్లో సైతం అదే హవా కొనసాగింది. ఇక తిమాజిపేటలో బిఆర్ఎస్ మెజార్టీ కి అడ్డుకట్ట వేయగా బిజినపల్లి స్వల్పంగా కలిసి రాగా తాడూరు బిఆర్ఎస్ కు మెజార్టీ ఇచ్చింది . ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో తాడూరు మండలంలో 24 గ్రామ పంచాయతీల గాను కాంగ్రెస్ బిఆర్ఎస్ లు చెరోపది స్థానాలు గెలుచుకున్నాయి. బిజినపల్లి మండలంలో 35 గ్రామపంచాయతీలో 18 కాంగ్రెస్ 13 బిఆర్ఎస్ స్వాధీనం చేసుకున్నాయి. తిమ్మాజీపేటలో 26 గ్రామపంచాయతీలకు చెరో పదమూడుతో సమఉజ్జీలుగా నిలిచాఇ .నాగర్ కర్నూల్ 18 గ్రామ పంచాయతీలలో పది కాంగ్రెస్ 6 ఆర్ బి ఆర్ ఎస్, రెండు ఉమ్మడి అభ్యర్థులు విజయం సాధించారు. సొంత గ్రామంలో ఎదురీత...ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సొంత గ్రామమైన తూడుకుర్తిలో కాంగ్రెస్ బిఆర్ ఎస్ మధ్య జరిగిన హెూరాహెూరీ పోటీలో కాంగ్రెస్ కేవలం 225 ఓట్ల స్వల్ప తేడాతో గట్టెక్కింది. 4 వేలకు పైగా ఓట్లు పోల్కాగా అతికొద్ది మెజార్టీ సాధించడం అంటే పరోక్షంగా బిఆర్ఎస్ నైతిక విజయం గానే భావించవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక మాజీ ఎమ్మెల్యే మర్రి స్వగ్రామం నేరేళ్లపల్లిలో బిఆర్ఎస్ క్లీన్ స్విఫ్ట్ చేయడం జరిగింది. బిజినపల్లి మండలం నియోజకవర్గంలో 35 గ్రామపంచాయతీలతో అతిపెద్ద మండలం గా ఉంది. ఈ మండలంలో బహు నాయకత్వాన్ని అదుపు చేయడంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు విఫలమయ్యారు అక్కడ అవినీతి ముద్రలు పడ్డ నేతలకు వెంటేసుకుని తిరగడం ,మండలంలోని నాయకులు ఒకరికి మరొకరు వెన్నుపోటు పొడుచుకునేందుకు చేసిన ప్రయత్నాలు పార్టీ ఎదుగుదలకు గొడ్డలి పెట్టుల మారినా వాటిని సరి చేయడంలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మీనా మేషాలు లెక్కించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ మండలంలో పెద్ద గ్రామాలు రాజకీయ చైతన్యం కలిగినవి గతంలో కాంగ్రెస్కు గట్టిపట్టు ఉన్నవి బి ఆర్ ఎస్, బిజెపిల పరం కావడం కాంగ్రెస్ నేతల వైఫల్యాలకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు అంటున్నారు. నాగర్ కర్నూల్ మండలం కూడా విపక్ష పార్టీలను అక్కున చేర్చుకోవడం గమనార్హం.

## ఎన్‌టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్‌సీసీ ర్యాంక్ ప్రదానోత్సవం




**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎన్‌టిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళలు)లో ఎన్‌సీసీ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి ర్యాంకులు సాధించిన ఎన్‌సీసీ విద్యార్థినులను అభినందిస్తూ ఎన్‌సీసీ ర్యాంక్ ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ యూనిట్‌కు చెందిన 8 (టి) బెటాలియన్ నుండి సుబేదార్ మంజోయ్ కుమార్ మరియు హవిల్దార్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై, విద్యార్థినులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. రాజేందర్ ప్రసాద్ ఎన్‌సీసీ శిక్షణలో విద్యార్థినులు చూపిన క్రమశిక్షణ, సాధించిన విజయాలను ప్రశంసిస్తూ ర్యాంకులు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అమినా ముమ్తాజ్ జహాన్, డా. పద్మ అనురాధ, డా. అనిత, డా. జె. సిందేవిలు పాల్గొని, ఎన్‌సీసీ కార్యకలాపాల పట్ల విద్యార్థినులు చూపుతున్న నిబద్ధత, అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విద్యార్థినులు ఎన్‌సీసీ ద్వారా మరింత ఉత్తమత సాధించేలా ప్రోత్సహిస్తూ విజయవంతంగా ముగిసింది. 8

## విపత్తు సమయంలో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి



**పాలమూరు సూర్య న్యూస్:** జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్ డిఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడ్డ క్షతగాత్రులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విపత్తు సమయంలో నీటిపారుదల, విద్యుత్, రహదారుల, పోలీస్, వైద్య, పౌరసరఫరాల, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసేందుకు ఏటా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అధారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని లైన్ డిపార్ట్మెంట్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కృష్ణా నదీ పరివాహక ప్రాంతాల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రజలకు, మీడియాకు కృతజ్ఞతలు -జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా పరిధిలో నిర్వహించిన గ్రామపంచాయతీ మూడు విడతల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా ముగిసిన సందర్భంగా, ఎన్నికల ప్రక్రియకు పూర్తి సహకారం అందించిన జిల్లా ప్రజలకు ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో పోలీస్ శాఖకు సహకరించి, ఎన్నికల నిబంధనలను పాటిస్తూ శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో కీలక పాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బాధ్యతాయుతమైన కథనాలు, సమన్వయంతో కూడిన సహకారం ఎన్నికల విజయవంతమైన నిర్వహణకు ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు. అలాగే, ఎన్నికల విధుల్లో నిబద్ధతతో, క్రమశిక్షణతో పని చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగుల సేవలను ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రశంసించారు. ప్రజల సహకారం, మీడియా మద్దతుతోనే ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించగలిగామని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగించాలని ఎస్పీ కోరారు.

## శ్రీ కురుమూర్తి స్వామి వారిని దర్శించుకున్న భక్తజనం



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం దేవస్థానము లో శుక్రవారం అమావాస్య ను పురస్కరించుకుని శ్రీ కురుమూర్తి స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివస్తున్నారు అర్చకులు ఆలయాన్ని శుద్ధిచేసిన అనంతరం స్వామి వారి దర్శనం భక్తులకు కల్పించారు భక్తులు మెట్లపై కొబ్బరికాయలు కొట్టి గోవింద నామస్మరణము చేస్తూ స్వామి వారి చెంతకు చేరి తమ తమ ముక్కులను తీర్చుకున్నారు కొందరు భక్తులు స్వామివారికి నైవేద్యం సమర్పించారు శ్రీ కురుమూర్తి స్వామి ప్రత్యేక లక్ష్మీదేవి ఆలయంలో పాదుకలు ఆంజనేయస్వామి చెన్న కేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## టీఆర్టీఎఫ్ విద్యా సదస్సును విజయవంతం చేయండి

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ఏర్పాటై 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 80 వసంతాల అభ్యుదయోత్సవం విద్యా సదస్సు 21డిసెంబర్ ,2025న హైదరాబాదులోని నాగోల్ సాయిరాం గార్డెన్ లో విద్యా సదస్సు నిర్వహిస్తున్నారు. సదస్సును విజయవంతం చేయాలని శుక్రవారం ఓ ప్రకటనలో సంఘ అధ్యక్షులు రమాకాంత్ తెలిపారు .ఏపీటీఎఫ్ గా 1944లో స్వాతంత్రానికి పూర్వమే ఈ సంఘం ఏర్పాటు చేయబడింది.రాష్ట్ర పునర్విభజన తర్వాత 2014లో టీఆర్టీఎఫ్ గా మారింది. 80 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు నిరంతరం విద్యారంగ సమస్యలపై, ఉపాధ్యాయ సమస్యలపై ఎనలేని పోరాటం చేసిన సంఘముగా గుర్తింపు పొందింది.అంతేకాకుండా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో శాశ్వత సభ్యత్వమును కూడా పొందింది. పీఆర్సి,డీఏలు, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లులు, మెడికల్ బిల్లులు, టెట్ మొదలైన విషయాలపై ఎనలేని పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల పక్షాన నిలిచి 80 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యా సదస్సును ఏర్పాటు చేసింది కావున మేధావులు,ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యావంతులు, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు బండి రమాకాంత్ ప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ మొక్తాల మురళీ ఈ సందర్భంగా కోరారు.

## ఎండిన వృక్షాలతో వాహనదారులు జరభద్రం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** అచ్చంపేట నాగర కర్నూల్ ప్రధాన రోడ్డు వెంట పలుచోట్ల ఎండిపోయిన వృక్షాలు ప్రమాదకరంగా మారాయి, సమస్యను ఆర్ అండ్ బి శాఖ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నిమ్మకు నీరెత్తినట్టు వివరిస్తున్నారు, పలుచోట్ల ఎండిపోయిన వృక్షాలు వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి, ఇప్పటికైనా వాహనదారులు, తదితరులు రోడ్డు వెంట ప్రయాణం చేస్తున్నప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది, అదేవిధంగా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారి వెంట గల ఎండిపోయిన వృక్షాలను తొలగించి ప్రమాదకర పరిస్థితిని నివారించాలని వాహనదారులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారి వెంట తెలకపల్లి, చిన్న ముద్దునూరు, రా కొండ, జమిస్తాపూర్, దాసుపల్లి గేటు, రామ్ రెడ్డి పల్లి, అనంతసాగర్ గేటు, మంతటి కూడలి, తదితరచోట్ల ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ఎండిపోయిన వృక్షాలు ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కేటీర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్



**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన బూదురు నాగమ్మ మరణించిన విషయం తెలుసుకొన్న గ్రామానికి చెందిన కేటీర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ మృతదేహాన్ని సందర్శించి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికిఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో సయ్యద్ నిజాముద్దీన్మాడేం రవి పుప్పాల రవీందర్ సయ్యద్ ముజాహిద్ మీసాల శ్రీకాంత్ కొల్లే శేఖర్ వేముల గోపాల్ జూపల్లి శ్రవణ్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మండలంలో ఉపసర్పంచులు వీరే

**లింగాల, సూర్య న్యూస్ :** మండలంలోని 23 గ్రామపంచాయతీలో ఎన్నికైన ఉప సర్పంచులు. అంబటిపల్లి ఉప సర్పంచ్ తిప్పరాజు మల్లేష్ (8వ వార్డు), అప్పాయిపల్లి ఉప సర్పంచ్ బాసనమోని వెంకటయ్య (5వ వార్డు), అప్పాపూర్ పెంట ఉప సర్పంచ్ బాల గురవయ్య(7వ వార్డు) అవుసలికుంట ఉప సర్పంచ్ చాపల మధు (2వ వార్డు) బాకారం ఉప సర్పంచ్ బాతుక నాగమ్మ (8 వ వార్డు) క్యాంపు రాయవరం ఉపసర్పంచ్ సూర యాదయ్య (4వ వార్డ్ ), ఉప సర్పంచ్ వత్యపు శ్యామలమ్మ(4 వ వార్డు), దత్తారం ఉప సర్పంచ్ వెంకటయ్య( 8 వ వార్డ్ ), దారారం ఉప సర్పంచ్ కాట్రాజు భాగ్యమ్మ (10 వ వార్డు) జిలుగు పల్లి ఉప సర్పంచ్ ఇప్పటూరి మల్లయ్య( 4వ వార్డు) కోమటికుంట ఉప సర్పంచ్ చీమర్ల జంగిరెడ్డి (4వ వార్డు), ఉపసర్పంచ్ ముడావత్ శేఖర్(7 వ వార్డు) కొత్తకుంటపల్లి ఉప సర్పంచ్ పల్లపు బాలయ్య(3 వ వార్డు) లింగాల ఉప సర్పంచ్ వీరాస్వామి(7 వ వార్డు) మల్లెం చెరువు తండా ఉప సర్పంచ్ జర్పుల జ్యోతి(6 వ వార్డు), మగ్దుంపూర్ ఉప సర్పంచ్ కేతావత్ రవి (5వ వార్డ్ ), పద్మనపల్లి ఉపసర్పంచ్ నేనావత్ దేవి(5 వ వార్డు), రాంపూర్ఉపసర్పంచ్ కృష్ణయ్య (4వ వార్డు), రాయవరం ఉపసర్పంచ్ కేతావత్ జ్యోతి( 7 వ వార్డు) శాయిన్ పేట, ఉపసర్పంచ్ సాబావత్ శారద 2 వ వార్డ్) శ్రీరంగాపురం ఉప సర్పంచ్ ఏదుల రేనయ్య ఉప సర్పంచ్ సబేర బేగం (10 వ వార్డు) వల్లభాపూర్ ఉప సర్పంచ్ బాలస్వామి (3 వ వార్డు) ఎన్నికయ్యారు.

# దళిత మహిళ ప్రవళికను హత్య చేసిన నిందితులందర్నీ అరెస్టు చేయాలి

- దళితురాలు కాబట్టే అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు
- ప్రవళిక మృతి పై సమగ్ర విచారణ చేపట్టాలి
- కుటుంబానికి 30 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి
- రెండు రోజులైనా గ్రామాన్ని సందర్శించని కలెక్టర్ ఎస్పీ
- నిరసన ప్రదర్శనలో దళిత సంఘాల జేఏసీ డిమాండ్
- కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చిన కలెక్టర్ విజయేందిర బోయి







**పాలమూరు సూర్య న్యూస్:** మూసాపేట మండలం వేముల గ్రామంలో బుధవారం రాత్రి దళిత మహిళ ప్రవళికను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన, నిందితులందరినీ అరెస్టు చేయాలని దళిత సంఘాల జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రవళిక పోస్టుమార్టం అనంతరం ఆసుపత్రి నుండి ప్రధాన రహదారి వరకు నిరసన ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్, తెలంగాణ మాల మహానాడు, జాతీయ మాల మానాడు, ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ పరిరక్షణ జేఏసీ, మాలల చైతన్య సమితి, ఎరుకలి సంక్షేమ సంఘం, టి పి యు ఎస్,దళిత మోర్చా,తెలంగాణ ఉద్యమకారుల సంఘం,దళిత సంఘాల నాయకులు మాట్లాడారు.దళితురాలు కాబట్టే అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రెండు రోజులు కావస్తున్న కలెక్టర్, ఎస్పీ వేముల గ్రామాన్ని సందర్శించకపోవడం అందుకు నిదర్శనం అన్నారు. ప్రవళికను గ్యాంగ్ రేప్ చేసి హత్య చేసిన వారిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం అన్నారు. అత్యాచారం, హత్య ఘటనలో నలుగురున్నా ఒక్కడే హత్య చేశారని ఒకరినే అరెస్ట్ చేసి మిగతా వారిని వదిలిపెట్టడం సమంజసంకాదని ఆందోళన వ్యక్తం చేశారు. పోస్టుమార్టం రిపోర్టు వచ్చేవరకు 45 రోజులయ్యే అవకాశం ఉన్నందున కేసు తారు మారు కాకుండా చూడాలని, దళిత ప్రవళిక అత్యాచారం హత్య విషయంపై సమగ్ర విచారణ చేపట్టాలని, మిగతా ముగ్గురుపై రెండవ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రవళిక కుటుంబానికి 30 లక్షల ఎక్స్గ్రేషియా, డబుల్ బెడ్ రూమ్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నినదించారు. చట్ట ప్రకారము దళితుడు చనిపోయిన 24 గంటల్లో, ఆ గ్రామాన్ని కలెక్టర్ ఎస్పీ సందర్శించి కుటుంబానికి న్యాయం చేయాల్సి ఉన్నా,కనీసం ఆర్డిఓ కూడా ఆ గ్రామానికి వెళ్లలేదని,దళితులు అంటే అధికారులకు ఎంత చులకన భావన ఉందో అర్థమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా చేపట్టిన దళిత జేఏసీ బృందం దగ్గరికి జిల్లా యంత్రాంగం తరఫున తహసిల్దారు వచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామన్నారు. ప్రవళిక అంత్యక్రియలకు 20వేల ఆర్థిక సహాయము, మూడు నెలలకు సరిపోయే సరుకులు ఇవ్వాలని, జిల్లా యంత్రాంగం తరఫున ధర్నా దగ్గరికి తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రవళిక మృతదేహంతో అంబులెన్స్ లో వెళ్తున్న కుటుంబ సభ్యులను మార్గమధ్యంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలిసి ఓదార్చి కుటుంబానికి అన్ని రకాలుగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు మంత్రి నరసింహయ్య, డబ్బరాములు, కంచిమి గోపాల్, ఎం కురుమయ్య, మాణిక్యం రాజు, బ్యాగరి వెంకటస్వామి ,గంటి చిన్న, మూలే కేశవులు,సింగిరెడ్డి పరమేశ్వర్,కానుగడ్డ యాదయ్య, పాతూరు రమేష్, శ్రీవల్లి, శ్రీనివాసులు, కంచిమి గోపాల్, పి కొండయ్య, మహేందర్,వెంకట్ రాములు, కొండన్న పాల్గొన్నారు.

# ఐజ లో ప్రభుత్వ నిర్లక్ష్యం పై బీజేపీ వినూత్న నిరసన

**- గుంతలమయం అయిజ రోడ్లను మొరంతో పూడ్చి నిరసన తెలిపిన బీజేపీ శ్రేణులు**





**ఐజ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి అధ్వాన్న స్థితిపై భారతీయ జనతా పార్టీ నాయకులు మండిపడ్డారు. గుంతలమయంగా మారిన రోడ్లతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నిరసిస్తూ, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్. రామచంద్ర రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రోడ్డుపై ఉన్న గుంతలను మొరంతో పూడ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్. రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, అయిజ ప్రధాన రహదారి పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే రోడ్డు ఎక్కడుందో, గుంత ఎక్కడ ఉందో తెలియక వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పాఠశాల విద్యార్థులు, వృద్ధులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో దీపాల్లా మారాయని ఆయన ధ్వజమెత్తారు. ప్రభుత్వం, ఆర్ %డ% బీ శాఖ వైఫల్యం ప్రధాన రహదారిపై నిత్యం రద్దీ ఉంటుందని, అత్యవసర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొన్నా ఆర్ %డ% బీ శాఖ అధికారులు, ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. "ప్రజల ప్రాణాలు అంటే ప్రభుత్వానికి అంత చౌకగా కనిపిస్తున్నాయా?" అని ఆయన ప్రశ్నించారు. ఏదైనా ప్రాణనష్టం జరిగితే దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆందోళనలు తప్పవు వెంటనే అధికారులు స్పందించి, నాణ్యమైన పనులతో రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. బాధ్యత మరిచిన ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్సేన్ రావు, చిన్న శంకరయ్య, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, వీరయ్య చారి, ఖుషి, నరసింహులు, బసన్న గౌడ్, రాజశేఖర్, రఘు, చిట్టి బాబు, సురేష్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీబీజీ రామ్ జీ బిల్లు ను వెంటనే ఉపసంహరించుకోవాలి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి కేంద్ర బిజెపి ప్రభుత్వం విబిజి రామ్ జి పేరు పెట్టి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచే చర్యను ఖండిస్తూ శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గము పర్వతాలు మాట్లాడుతూ వామపక్ష పార్టీలైన కమ్యూనిస్టు పార్టీల పోరాటాల తో అప్పటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నీరుగారుస్తూ పేదలపొట్ట కొట్టడానికి బిజెపి కుట్ర పన్నిందన్నారు, ఎన్డీఏ సర్కారు 90% ఉన్న తన వాటాను 60 శాతానికి కుదించటం చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఒక పథకంగా మారుస్తూ మహాత్మా గాంధీ పేరు తొలగించి కొత్త పేరు పెట్టి గ్రామీణ ప్రాంత వ్యవసాయ కూలీల కు తీవ్ర అన్యాయం చేయాలని చూస్తున్నదన్నారు, ప్రభుత్వం వెంటనే కొత్తగా తెచ్చిన విబి జి రాంజీ బిల్లును ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలు చిన్న మధ్య తరగతి రైతులు ఆందోళన ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేస్తూ నిధులు పెంచాలని అదేవిధంగా 200 రోజులు పని కల్పిస్తూచట్టం లోని నిబంధనలు నీరు గార్చకుండా రోజుకూలి 600ల కు పెంచాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు, సి.ఆంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు, దళిత ఉద్యమ నాయకులు జి. సుధాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.శ్రీనివాసులు, నాయకులు రాములు వెంకటయ్య, సిపిఎం మండల నాయకులు ఎల్. బక్కయ్య, జగన్, రాము ,భీమరాజ్, ముకురాల గ్రామ వార్డు సభ్యులు సిద్దయ్య, లక్పతి, లక్ష్మణ్, నిరంజన్ తదితరులు ఉన్నారు.

## సర్వే పాత బకాయిలు ఇచ్చేదాక సర్వే చేయం - సిఐటియు





**పాలమూరు సూర్య న్యూస్:** గతంలో చేపట్టిన సర్వేల పాత బకాయిలు ఇచ్చేవరకు సర్వేలు చేయబోమని ఆశ వర్కర్లు నినదించారు. ఆశ వర్కర్లకు గతంలో చేపట్టిన సర్వే బకాయిలు ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ విజయేంద్ర బోయిని, డిఎం అండ్ హెచ్ ఓ కృష్ణ లను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. లెప్రసీ, మలేరియా, టీబి, ఎయిడ్స్, విష జ్వరాలు, డెంగ్యూ మలేరియా సర్వేలు చేయిస్తూ పారితోషికాలు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, బకాయిలు ఇచ్చేవరకు లెప్రసీ సర్వేను బహిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, సీనియర్ నాయకులు ఆర్. రామ్ రెడ్డి, ఆది విష్ణువర్ధన్, ఆశా యూనియన్ నాయకురాలు సావిత్రి ,సునీత ,లక్ష్మి మంజుల, నిర్మల, హైమావతి, శివ లీల చంద్రకళ ,జయమ్మ పద్మ ,ఎల్లమ్మ పాల్గొన్నారు.

## స్పెషల్ యాక్టు పునరుద్ధిచాలి

**- తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్ యూనియన్**




**పాలమూరు సూర్య న్యూస్:** స్పెషల్ ఆక్ట్ ను పునరుద్ధరించాలని తెలంగాణ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. మందుల ధరలను తగ్గించాలని, కార్పొరేట్ మందుల కంపెనీలపై ప్రభుత్వం నియంత్రణ విధించాలని, కనీస వేతనాలు అమలయేలా చూడాలని యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లికార్జున్ ,శోభన్ యాదవ్ సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని లేబర్ కమిషనర్ కు అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు హైయ్యర్ పెన్షన్ అమలు చేయాలి




**పాలమూరు సూర్య న్యూస్:** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు హైయ్యర్ పెన్షన్ ను వెంటనే అమలు చేయాలని ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ బర్కత్ పుర లోని కేంద్ర ప్రభుత్వం ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం కమీషనర్-1 శివకుమార్ ను కలిసి వినతీ పత్రాన్ని సమర్పించారు. హైయ్యర్ పెన్షన్ అమలు కై జారీ చేసిన డిమాండ్ లేఖలపై లక్షలాది రూపాయలు డిడి ల రూపంలో కమీషనర్ పేర సమర్పించి సంవత్సర కాలం దాటిపోయిందని, పెన్షన్ రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే చెల్లించే ఏర్పాటు చేయాలని ఆయన కోరగా, అందుకు కమీషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రాజేంద్రబాబు డైరీ, క్యాలెండర్ ను అందజేశారు. కార్యక్రమంలో ఫోరం రాష్ట్ర కోశాధికారి సయ్యద్ ఫరీద్, జిల్లా కమిటీ నాయకుడు బొక్క నర్సింహులు పాల్గొన్నారు.

## ఆకస్మితంగా చిన్నారి మృతి



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని వివర్స్ కాలనీ కి చెందిన శివకుమార్ లక్ష్మీ లకు ముగ్గురు సంతానం పెద్ద కూతురు శిరీష వయస్సు 9సంవత్సరాలు రోజు ఎంతో చలాకీగా ఉండే శిరీష అన్నిట్లో ఎంతో ఉత్సాహంగా ఉండేది. రోజువారి లాగానే గురువారం రోజు స్కూల్ కి వెళ్ళి సాయంత్రం తిరిగి వచ్చి హెూంవర్క్ చేసుకొని అమ్మతో కబుర్లు చెప్పుకుంటూ నవ్వుతూ ఉంది. శుక్రవారం ఉదయం కూడా తల్లి లక్ష్మి లతోమాట్లాడి స్కూల్ కు వెళ్లే క్రమంలో చిన్నారి శిరీష అమ్మ నాకు చేతులు పైకి లేవడం లేదు అని చెప్పడంతో కొత్తకోట లోని రాహుల్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా వారు పరీక్షలు చేసి మహబూబ్నగర్ వెంబడే తీసుకెళ్లమని డాక్టర్లు సూచించడంతో చిన్నారిని అంబులెన్స్ లో మహబూబ్ నగర్ తీసుకువెలుగుతుండగా మార్గమధ్యలోనే తుది శ్వాస విడిచింది. చిన్నారి శిరీష ను ఎస్ వి ఎస్ హాస్పిటల్ లో డాక్టర్లు పరీక్షించగా చిన్నారి మృతి చెందిందని ధృవీకరించారు. చిన్నారి ముద్దు దేహం గల కారణాలను డాక్టర్లను అడగగా పాము కట్టి నట్లు అనుమానాలు ఉన్నాయని అన్నారు.చిన్నారి మృతదేహం చూసి రివర్స్ కాలనీవాసులు కన్నీరు మున్నీరు అయ్యారు.

# చేనేత రుణమాఫీ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- మేడం రామకృష్ణ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**గద్వాల సూర్య న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికుల రుణమాఫీ కోసం ఇటీవలే రూ.33 కోట్ల నిధులను విడుదల చేసింది, ఇది గతంలో ఇచ్చిన హామీ మేరకు అమలవుతుంది, దీనివల్ల వేలాది మంది నేతన్నల అప్పులు తీరుతాయి, ఈ నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి. కాని చేనేత కార్మికుల రుణమాఫీ నిధులు జమ అయినప్పటికీ, ఎన్నికల కోడ్ వంటి కారణాలతో అమలులో ఆలస్యం జరిగిందని, దీంతో కార్మికుల నిధులు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ డిమాండ్ చేశారు. గద్వాల జిల్లా కేంద్రంలో చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మ్యాడం రామకృష్ణ మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన చేనేత రుణమాఫీని తక్షణమే చేయాలని అట్టి ప్రక్రియకు సంబంధించిన పనులు వేగవంతం చేసి తక్షణమే చేనేత రుణమాఫీ అయ్యేటట్లు జిల్లా చేనేత జౌళి శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు రుణమాఫీ ప్రకటించి ఏడాదిన్నర గడుస్తున్న ఇప్పటివరకు రుణమాఫీ ప్రక్రియ నత్తనడక నడవడం చాలా బాధాకరమని చేనేత కార్మికులకు బ్యాంకు అధికారుల నుండి రుణ వసూళ్ల కొరకు చాలా ఒత్తిడి చేస్తున్న సందర్భంగా చేనేత కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని కాబట్టి చేనేత జౌళి శాఖ అధికారులు తక్షణమే ఈ యొక్క రుణమాఫీ ప్రక్రియ వేగవంతం చేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని అన్నారు అదే విధంగా గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేతన్న భరోసా సంక్షేమ పథకం కూడా తక్షణమే కార్మికుల కు లబ్ధి చేకూరే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి కార్మికులని ఆర్థికంగా ఆదుకోవాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా చేనేత త్రిఫ్ట్ ఫండ్ పథకానికి సంబంధించిన నగదు కూడా ప్రతి నెల నెల వచ్చే విధంగా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎండి నిషాక్ చేనేత కార్మిక సంఘం నాయకులు పోతు వీరేష్ వీరన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార ఆర్భాటం కోసం ప్రజాధనాన్ని దుబారా చేసిన రేవంత్ రెడ్డి

- **అబద్దాల పునాదులపై ఉన్న కాంగ్రెస్ కూలడం ఖాయం**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ కు గుణపాఠం**
- **క్యాంపు కార్యాలయం ఎవరి సొత్తు కాదు**
- **మీడియా సమావేశంలో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు.గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి.వాకిటి శ్రీధర్**



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** అందాల పోటీలు,ఫుట్ బాల్ స్టేడియం, ఇతర ప్రచార ఆర్భాటం కోసం రేవంత్ రెడ్డి రూ.3000కోట్ల ప్రజాధనాన్ని దుబారా చేశారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు.గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి.వాకిటి శ్రీధర్లు ఆరోపించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని నిరంజన్ రెడ్డి గారి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ 420హామీలు,6గ్యారంటీలు ఇచ్చి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతకు గురైనారని అన్నారు.నిశ్శబ్ద విప్లవం ద్వారా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించారని, ఇది తట్టుకోలేని స్థానిక ఎమ్మెల్యే అసహనంతో ప్రజాస్వామ్యానికి చేటు తెచ్చేవిధంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రచార ఆర్భాటం కోసం ప్రజాధనాన్ని దుబారా చేసిన రేవంత్ రెడ్డి:జిల్లా అధికార ప్రతినిధి.వాకిటి శ్రీధర్ రేవంత్ రెడ్డి ప్రజాధనాన్ని తన ప్రచార ఆర్భాటం కోసం రూ.3000కోట్లు దుబారా చేశారని జిల్లా అధికార ప్రతినిధి.వాకిటి శ్రీధర్ ఆరోపించారు.135 గ్రామ పంచాయతీలకు గాను,122 పంచాయితీలు బిఆర్ఎస్ ను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పారని దుయ్యబట్టారు.రేవంత్ రెడ్డి పాలనలో వైఫల్యం చెందినందుకే 50శాతం పంచాయతీలకు పరిమితమైనారని ఎద్దేవా చేశారు.క్యాంపు కార్యాలయం ఎవరి సొత్తు కాదని,బిఆర్ఎస్ సర్పంచులు నీ గేటు కూడా తొక్కరని ఎద్దేవా చేశారు.ఈ సమావేశములో జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రీస్వామి,నాయకులు రాళ్ళకృష్ణయ్య,ఎద్దులసాయి కుమార్,స్టార్ రహీమ్,జోహెబ్ హుస్సేన్,చిట్యాలరాము తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అశఫాక్విల్లా ఖాను 98వ వర్ధంతి సభ




**మదనపురం సూర్య:** భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు అష్ఫాక్విల్లా ఖాన్ 98వ వర్ధంతిని వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రంలో ఆవాజ్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అష్ఫాక్విల్లా ఖాన్ చిత్రపటానికి ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి జబ్బర్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర అధ్యక్షులు యం డి జబ్బార్ , మైనారిటీ సంఘము నాయకులు అంజాద్ అలీ, రావుఫ్,అబుద్దుల్ అమిర్,రామకృష్ణ, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు రమేష్,మాట్లాడుతూ, భారతదేశంలో పరాయి పాలన, బ్రిటిష్ వాళ్ళని ఎదిరించి భారత దేశనికి స్వతంత్ర పోరాటంలో అష్ఫాక్విల్లా ఖాన్ తన వంతు పోరాటాన్ని నిర్వహించి 27 సంవత్సరాల చిన్న వయసులోని ఉరి తీయడం అనేది జరిగింది. కుల మతాలకతీతంగా స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న నేటి పాలకులు మతాలను కులాలను విభజించి పాలిస్తున్నారని భారతదేశంలో మరో స్వసంత్ర పోరాటం జరగవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పాలన వద్దు స్వదేశీ పాలన కోసం నాటి స్వతంత్ర పోరాటంలో అనేక మతాలకు సంబంధించిన పోరాట యోధులు అమరులైతే నేటి పాలకులు భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొనక పోయిన కొన్ని మతాల పైన బురద జల్లడమైనటువంటిది పని పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అష్ఫాక్విల్లా ఖాన్ కి మరోసారి విప్లవ జేజేలు అర్పిస్తూ వారి యొక్క ఆశయ సాధన కోసం భారతదేశ ప్రజలందరూ కంకణ బద్ధులై ముందుకు నడవాలని ప్రజలందరికీ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మైనార్టీ సంఘము నాయకులు రఫీక్, అమిర్, ఖాజా, రహీమ్, మౌలాలి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## నడి రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతను పూడ్చాలి



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో వీధి వెంట కల్వర్టుపై ఏర్పడిన ప్రమాదకర గుంతను వెంటనే మరమ్మత్తులు చేపట్టి ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు, ఇటీవల కాలంగా సైడ్ రైన్ పై ఏర్పడిన గుంత సమస్యను ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు, కల్వర్టుపై గుంతను మరమతు చేయాలని డిమాండ్ చేశారు, అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన విజ్ఞప్తి చేసినా ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు స్లాబ్ గుంతను మరమ్మతు చేసే ఆదుకోవాలని చెప్తున్నారు, ఈ సమస్యపై కార్యదర్శి ఉమాదేవి దృష్టికి తీసుకెళ్లి అడుగగా ఒక పది రోజుల్లో కల్వర్టు గుంతను మరమ్మతు చేసి సమస్యను తొలగిస్తామని తెలిపారు.

**NAME CHANGE**

I, MOHAMMED KHAJA MOINUDDIN S/O MOHAMMED MOULANA, aged 78 years, R/o H.No.1-8-5/1, Near Fire Station, Mahabubnagar District-509001, Telangana, my son MOHAMMED YOUNUS is the holder of Passport No.M8646251, issued on 07.05.2015, date of expiry on 06.05.2015, Place of issue at Hyderabad, wherein my name has been recorded as MOHAMMED KHAJA MOINUDDIN and whereas in my son's SSC Memo, my name has been recorded as KHJA MOINODDIN.
That MOHAMMED KHAJA MOINUDDIN S/O MOHAMMED MOULANA shall henceforth be called as MOHAMMED KHAJA MOINODDIN S/O MOHAMMED MOULANA.

సూర్య
www.suryaa.com
శనివారం
20 డిసెంబర్ 2025

# అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతా...

**ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు...**

**మేడిగడ్డ తండా సర్పంచ్ పాత్లవత్ ధర్మి లస్కర్ నాయక్...**



**బాలానగర్ సూర్య :** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో మేడిగడ్డ తండా పంచాయితీని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని మేడిగడ్డ తండ సర్పంచ్ గా ఎన్నికైన పాత్లవత్ ధర్మి లస్కర్ నాయక్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ధర్మి లస్కర్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ గ్రామంలో అన్ని మౌలిక వసతుల కోసం కృషి చేస్తానని గ్రామంలో నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అండగా నిలుస్తానని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మేడిగడ్డ తండా గ్రామపంచాయతీనీ అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్క ఓటర్ దేవుళ్ళకు మరియు గ్రామ పెద్దలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ధర్మీలస్కర్ నాయక్ తెలిపారు.

## పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలి ఆదర్శంగా నిలవాలి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసి బిజెపి సర్పంచులు అందరికీ ఆదర్శంగా నిలవాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ సూచించారు. ఉట్కూర్ మండలం బిజ్వార్ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కోల్లంపల్లి అంజయ్యను,వార్డు సభ్యులు చెన్నారెడ్డి, రాఘవేంద్ర, గుడిసె చిన్న రాజు లను సీనియర్ బీజేపీ నాయకులు నాగు రావు నామాజీ ,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా నాగురావు నామాజీమాట్లాడుతుఅం7దరూ కలిసి పని చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల నుంచి నిధులు తీసు కొని వచ్చి బిజ్వార్ ను అభి వృద్ధి చేయాలని అన్నారు. తమ వంతుగా ఈ అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజప్ప,ఆంజనేయులు గౌడ్,హెచ్.నర్సింహా,అశోక్ గౌడ్,తిరుపతి,పత్తి ఆంజనేయులు,వెంకటప్ప,తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ పరీక్ష వాయిదా వేయాలి

## బిబిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఉపాధ్యాయ అర్హత టెట్ పరీక్ష ను వాయిదా వేయాలని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామా జీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. టెట్ పరీక్ష రాయాల్సిన వారిలో ఉపాద్యాయులు ఉన్నారని ఆయన అన్నారు. ఉపాద్యాయులు గత 20 రోజులుగా పంచాయితీ ఎన్నికల విధుల్లో బిజీగా గడిపారని పేర్కొన్నారు. దీంతో ఉపాద్యాయులు టెట్ పరీక్ష రాయడానికి సన్నదం అయ్యే పరిస్థితీ లేకుండా పోయిందని అన్నారు. వారికి టెట్ పరీక్ష రాయడానికి సన్నద్ధం కావడానికి సమయం ఇవ్వాలని అందుకు టెట్ పరీక్ష వాయిదా వేయాలని కోరారు.

## సౌత్ జోన్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** క్రీడా విభాగం : అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్ జోన్ ఆల్ ఇండియా ఇంటర్నెట్ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీ ఫుట్ బాల్ మరియు అథ్లెటిక్స్ పురుషుల విభాగంలో ఈనెల 22 న ఫుట్ బాల్ మరియు అథ్లెటిక్స్ 23 న ఎంపికలు ఉంటాయని పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు స్పోర్ట్స్ యూనిఫామ్ తో తమ తమ కాలేజీకి సంబంధించిన బోనాఫైడ్ సర్టిఫికెట్ పై ఆ కాలేజీ యొక్క ప్రిన్సిపల్ సంతకం చేసుకుని 17 నుండి 25 సంవత్సరాల మధ్య వయసు గల క్రీడాకారులు మాత్రమే అర్హులు. క్రీడాకారులు కూడా పాలమూరు యూనివర్సిటీలోని అనుబంధ కళాశాలలో చదువుతున్న వారే ఉండి ఉదయం 9 గంటలకు ఫుట్ బాల్ మహబూబ్ నగర్ స్టేడియం గ్రౌండ్ న్యూ బస్ స్టాండ్ దగ్గర మరియు అథ్లెటిక్స్ పాలమూరు యూనివర్సిటీ సింథటిక్ అథ్లెటిక్స్ గ్రౌండ్ నందు హాజరుకావాలని ఇందులో ఎంపికైన క్రీడాకారులు ఫుట్ బాల్ జనవరి 5 నుండీ 11 వరకు వోక్స్ సెన్ యూనివర్సిటీ, హైదరాబాద్ తెలంగాణ లో మరియు అథ్లెటిక్స్ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ సైన్సెస్ లో జనవరి 12 నుండి 16 వరకు జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,రిజిస్టర్ పూస రమేష్ బాబు హాజరవుతున్నట్లు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆకట్టుకున్న వర్తకజాతర



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహబూబ్‌నగర్ కామర్స్ విభాగం మరియు ఔత్సాహిక అభివృద్ధి విభాగం సమన్వయంతో వినియోగదారుల దినోత్సవం 2025 సందర్భంగా వర్తకపు జాతరను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలమూరు విశ్వవిద్యాలయం అధ్యాపకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ చంద్ర కిరణ్ ,డాక్టర్ కిషోర్ విచ్చేసి అన్ని స్టాల్స్ ను గమనించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ,విద్యార్థులలో ఉన్న సృజనాత్మకత మరియు వినూత్న ఆలోచనలను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి అన్నారు. భవిష్యత్తులో ఈ విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి ఈ వర్తకపు జాతర అంకురార్పణ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో 58 మంది విద్యార్థులు వివిధ రకాల వస్తువులతో 33 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామర్స్ విభాగం అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ,విభాగాధిపతులు,కామర్స్ అధ్యాపకులు డాక్టర్ మంజుల, డాక్టర్ నాగరాజా చారి, మహమ్మద్ ఆరిఫ్, రుక్సానా బేగం, రామేశ్వరి, లావణ్య, రేష్మ బేగం, అఫ్రోజ్ జబీన్,చంద్రశేఖర్, పాండు మరియు కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అన్ని పరీక్షలకు విద్యార్థులు హాజరు కావాలి...

**- జిల్లా విద్యాధికారి గోవిందరాజులు**



**కోస్గి సూర్య న్యూస్:** పదవ తరగతిలో వంద శాతం ఫలితాల సాధన కోసం జిల్లా యంత్రాంగం తీవ్రంగా కృషి చేస్తున్నదని జిల్లా విద్యాశాఖాధికారి గోవింద రాజులు అన్నారు. శుక్రవారం కోస్గి మండలంలోని మీర్జాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయిలో నిర్వహించే అన్ని రకాల పరీక్షలకు విధిగా హాజరై ప్రధాన పరీక్షలకు సంసిద్ధులు కావాలని సూచించారు. ఉదయం,సాయంత్రం వేళల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులకు తల్లిదండ్రులు తమ పిల్లలు హాజరు అయ్యేలా సహకరించాలని సూచించారు. పరీక్షలకు సంబంధించి జావాబు పత్రాలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి విద్యార్థుల ప్రగతిని అంచనా వేసి తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించిన అనంతరం ప్రాంగణంలో గల ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థుల తరగతివారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి శంకర్ నాయక్,ఎంపిడిఓ శ్రీధర్,గ్రామ నూతన సర్పంచ్ అర్చన,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆహా ఏమి రుచి... తినరా...! మైమరచి..

**- విద్యార్థుల వంటకాలను ఆస్వాదించిన జిల్లా విద్యాధికారి..**

**- మీర్జాపూర్ లో ఆకట్టుకున్న ఆహారోత్సవం.**



**కోస్గి సూర్య న్యూస్:** తెలంగాణ సంప్రదాయక వంటకాలను ప్రదర్శించడంతోపాటు అందరికీ రుచి చూపి చిన్నారులు అభినందనలు అందుకున్నారు. నారాయణపేట జిల్లా కోస్గి మండలం మీర్జాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆహారోత్సవం (ఫుడ్ ఫెస్టివల్) నిర్వహించారు. తెలంగాణ వంటకాలతో పాటు రకరకాల పానీయాలు,ఆరోగ్యాన్ని అందించే పదార్థాలతో కొనసాగిన ఈ ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. పాఠశాలకు చెందిన విద్యార్థులు తాము స్వయంగా తయారుచేసిన వంటకాలలో ఉపయోగించిన పదార్థాలు, వాటి పోషక విలువలను గూర్చి వివరించారు. భక్షాలు పెరుగన్నం, సద్దన్నం, పులిహోర పచ్చిపులుసు, సిర్కుర్మా, పాయసాలు, వంటి పదార్థాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకం ప్రథమ బహుమతి దక్కించుకుంది. అనంతరం జిల్లా విద్యాధికారి గోవిందరాజులు విద్యార్థుల కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ నాయక్, ఎంపీడీవో శ్రీధర్, మద్దూర్, గుండుమాల్ ఎంపీడీఓలు వేణుగోపాల్, రామన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దనరెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శేఖరయ్య, గ్రామ నూతన సర్పంచ్ అర్చన, కార్యదర్శి బసప్ప, భారతీయ ఎయిర్టెల్ ప్రతినిధి నిరంజన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ పెన్షన్ కు కృతజ్ఞతగా స్థిత ప్రజ్ఞకు చిరు సన్మానం

**- ఫ్యామిలీ పెన్షన్ చనిపోయిన ప్రతీ సిపిఎస్ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక బరోసా స్థిత ప్రజ్ఞ**



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సి.పి.యెస్ ఉద్యోగి కీ.శే.వీరేంద్రనాథ్ ఫిబ్రవరి 2019 లో మరణించారు. 4 సంవత్సరాల ఫ్యామిలీ పెన్షన్ సంబంధిత అరియర్స్ 10లక్షల 73వేల రూపాయల బిల్ అయి రాజశ్రీ బ్యాంకు ఖాతాలో జమ అయ్యిందని శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇది కేవలం మన సిపీఎస్ ఉద్యోగుల ఐక్యత తో శంఖారావం, జనజాతర ,ఆయుత ధర్మ దీక్ష లాంటి పోరాటాల వల్లే గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ సాధించుకోవడం జరిగిందని, ఫ్యామిలీ పెన్షన్ చనిపోయిన ప్రతీ సి పి ఎస్ ఉద్యోగి కుటుంబానికి ఒక ఆర్థిక బరోసాగా నిలుస్తుందని తెలిపారు .సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం.స్థిత ప్రజ్ఞ అన్నారు. కి.శే.వీరేంద్ర నాథ్ భార్య రాజశ్రీ కు సి. పి.యెస్ లో వచ్చే 1200 రు. పెన్షన్ రద్దు అయ్యి, పాత పెన్షన్ విధానం లో మాదిరి నెలకు 20,000 రూ.ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయించినందుకు గాను, సి పి ఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.యం.చంద్ర కాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేందర్రెడ్డి , మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఫ్యామిలీ పెన్షన్ సాధించుటలో సిపీఎస్ యూనియమ్ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ కృషి పట్ల కృతజ్ఞతా భావంతో కలిసి, శాలువతో కృతజ్ఞతలు తెలిపి రాజశ్రీ సంఘ సభ్యత్వాన్ని స్వీకరించారు. రాజశ్రీ మాట్లాడుతూ, టి ఎస్ సి పి ఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగా ఫ్యామిలీ పెన్షన్ సాధించడం వల్ల ఈరోజు నా కుటుంబానికి ఒక ఆసరా దొరికిందని తెలిపారు. జిల్లా అధ్యక్షులు కె.యం.చంద్రకాంత్ మాట్లాడుతూ ,ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన విధంగా ప్రజా ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తుందని ఆశ భావంతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల యాభై వేల మంది సిపిఎస్ ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపీఎస్ జిల్లా నాయకులు బాల్ రాజ్, కురుమూర్తి,రవిరాజా,శ్రీను నాయక్,ప్రకాశ్ పాల్గొన్నారు.

## భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్





**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కుటుంబ సమేతంగా కలిసి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు శుక్రవారం ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన శ్రీశైలం దర్శనానికి వెళ్తూ మార్గమధ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూర్ గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్ కు చేరుకున్న భారతదేశ ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ కు నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. కాసేపు విరామం తర్వాత నేరుగా శ్రీశైలం దర్శనానికి బయలు దేరి వేళ్ళారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి అమరేందర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మారడు గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ అలీమ్ ను సన్మానించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం పదరా మండలం మారడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ హన్మ నాయక్ ని, డిప్యూటీ సర్పంచ్ అలీం ని బుధవారం జరిగిన గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్బంగా శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ అధ్యక్షులు శేఖర్, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ దేశవత్ రాములు నాయక్. రెడ్డెం, వెంకటేశ్వర్ల రెడ్డి. శంకర్. మల్లయ్య కృష్ణరెడ్డి. హరికుమార్ నాయక్ గఫ్ఫార్ వెంకట్రాం నాయక్, కడారి వెంకటయ్య, ఈరదాసు, వెంకటయ్య, బుచ్చయ్య, నారాయణ,బిక్య నాయక్,శక్రు నాయక్, లక్ష్మన్, తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట అభివృద్ధికి నా వంతు పూర్తి సహకరిస్తా. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం నా వంతు పూర్తి సహాయ సహకారాలు నూతన సర్పంచులకు అందిస్తానని, గ్రామపంచాయతీలో ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హామీ ఇచ్చారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా ఉన్నతనంగా ఎన్నికైన సర్పంచులను అభినందించే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని నూతన సర్పంచులను శాలువా కప్పి సన్మానించి అభినందించారు. 12

# క్షమించే తత్వాన్ని ప్రపంచానికి తెలిపిన గొప్ప వ్యక్తి జీసస అచ్చంపేటలో క్రిస్టియన్ భవనానికి స్థలం కేటాయిస్తా

**- అచ్చంపేట సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**





**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను సెమీ క్రిస్మస్ ఆర్గనైజేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించారు.తాసిల్దార్ సైదులు పర్యవేక్షణలో నిర్వాహన చేశారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై మాట్లాడుతూ.. ప్రపంచానికి శాంతి నీ పరిచయం చేసిన గొప్ప వ్యక్తి జీసస్ అని ఆయన చూపిన మార్గం, ప్రతి పాపిని కూడా క్షమించాలనే దయ గుణం ప్రతి ఒక్కరికి ఉండాలని సూచించారు. అలాగే నాకు ఏ మతం కాదని అన్ని మతాలు సమానమని, క్రీస్తు చూపిన ప్రేమ ఆదరణ చాలా గొప్పదన్నారు. అచ్చంపేట పట్టణంలో వచ్చే ఏడాది నాటికి క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కోసం స్థలం, భవనం ఏర్పాటు చేయిస్తానని అందుకోసం రూపాయలు కోటి మంజూరు చేస్తామని అన్నారు అలాగే నియోజకవర్గంలో ఎక్కడైనా చర్చిలు అసంపూర్తిగా ఉంటే వాటిని ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు తగిన నిధులు ఏర్పాటు చేస్తారని అందుకు నివేదికలు ఇవ్వాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం మైనార్టీ వెల్ఫేర్ ద్వారా రిజిస్ట్రేషన్ ఉన్న ప్రతి చర్చికి రూ.30 వేల క్రిస్మస్ పారితోషకం అందజేస్తుందన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ప్రధాన వక్తగా ప్రసంగికులు బ్రదర్ సునీల్ వర్ధన్ దైవ సందేశం అందజేశారు. అనంతరం క్రిస్మస్ కేకును ఎమ్మెల్యే చేతుల మీదుగా కట్ చేశారు. అలాగే ప్రతి దైవ సేవకుడికి ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,, కాశన్న యాదవ్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన పాస్టర్లు దైవ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు పనిచేయాలి.

- కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.
- నూతనంగా సర్పంచులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి.
- గ్రామాలలో నెలకొన్న మౌలిక వసతులపై దృష్టి సారించాలి.
- నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉపసర్పంచుల సన్మాన కార్యక్రమంలో దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే.






**అచ్చంపేట సూర్య న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అచ్చంపేట నియోజకవర్గం వివిధ మండలాల గ్రామాల నుండి నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉపసర్పంచులకు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ ఉప సర్పంచ్ బాధ్యతలు విధులు నిర్వహణ మొదలైన వాటిపై సర్పంచులకు దిశా నిర్దేశం చేశారు.గ్రామాల్లో అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు బాధ్యతయుతంగా పనిచేయాలి, గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందుండాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని సూచించారు.గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వపరంగా నా పరంగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పర్వతాపూర్ క్రాస్ రోడ్ పెట్రోల్ బంక్ దగ్గర ప్రమాదకర రోడ్డు గుంత



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండలంలోని పర్వతాపూర్ దగ్గర పెట్రోల్ బంక్ ఎదుట రోడ్డుపై ప్రమాదకర గుంత ఏర్పడింది, ఇటీవల కాలంగా భారీ వర్షాలకు ఏర్పడిన గుంతతో వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారింది, ప్రమాదకర గుంతతో నిత్యం వాహనదారులు అవస్థలకు గురవుతున్నారు, నాగర్ కర్నూల్ అచ్చంపేట ప్రధానా రోడ్డు వెంట తెలకపల్లి సమీపంలో గల రోడ్డు గుంత మరమ్మత్తును ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, ప్రతినిత్యం రోడ్డు వెంట శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు , ప్రయాణికులు వందల సంఖ్యలో ప్రయాణాలు చేస్తున్నారు, తెలకపల్లి సమీపంలో ఇరువైపులా వారి వర్షాలకు పలుచోట్ల ప్రధాన రోడ్డు వెంట గుంతల మయం కావడంతో ప్రయాణికుల బాధలు వర్ణనాతీతంగా మారాయి, ఇప్పటికైనా సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రధాన రోడ్డు వెంట గల గుంతలను మరమ్మతులను చేపట్టి వాహనదారులు ప్రయాణికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మామిళ్లపల్లి సర్పంచి, ఉప సర్పంచ్‌కు ఎమ్మెల్యే వంశీకృష్ణ సన్మానం



**ఉప్పునుంతల సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన సర్పంచి ముకురాల మోహన్ గౌడ్‌ను, ఉప సర్పంచ్ పానం సైదులును అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సర్పంచి, ఉప సర్పంచ్‌లకు సూచించారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంత రెడ్డి పాల్గొని సర్పంచి, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనతోనే హక్కుల రక్షణ. అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి స్పందన.



**అచ్చంపేట సూర్య న్యూస్ :** చట్టాలపై అవగాహనతోనే హక్కుల రక్షణ కలుగుతుందని అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి స్పందన అన్నారు. శుక్రవారం అచ్చంపేట మండల పరిధిలోని పలకపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు లో పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరు చట్టాలపై కావే కనీస అవగాహన కలిగి ఉండాలని చట్టాలపై అవగాహన ఉంటేనే తమ హక్కులను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్, ఎస్సై. సద్దాం, అడ్వకేట్ లు వెంకట్ శెట్టి, శ్రీధర్ రావు, వెంకటరమణ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గోపన్ పల్లి గ్రామ సర్పంచ్



**దేవరకద్ర సూర్య న్యూస్ :** దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామంలో ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కోమరి బాలరాజు మరియు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డ్ మెంబర్ లు మబ్బు వెంకటే రాములు, వన్నం ఆంజనేయులు , గద్వాల చిన్న బురాన్ , బిఆర్ఎస్ నాయకులు ఉప్పరి బాలు, నక్కబురాన్,మండ్ల రాజ్ కుమార్ ,వన్నం అశోక్ , వన్నం ఆశన్న తదితరులు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే జిఎంఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గోపన్పల్లి అధ్యక్షుడు కుమ్మరి రాంబాబు, కిసాన్ సెల్ కాంగ్రెస్ దేవరకద్ర మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ,నియోజకవర్గయూత్ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి బుచ్చన్న ,వరుణ్ రెడ్డి, శ్రీనివాసులు ,వడ్డే ప్రసాద్ ,తిరుపతిరెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 21న సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ జట్ల ఎంపిక

**మహబూబ్ నగర్ క్రీడలు సూర్య న్యూస్ :** ఈ నెల 24 నుండి 25 వరకు మెదక్ జిల్లా మనోహరాబాద్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాలికలకు ,ఈనెల 28 నుండి 29 వరకు నిర్వహించనున్న బాలుర రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ బాలుర ఉమ్మడి మహబూబ్ నగర్ జట్లను ఈ నెల 21 న ఎంపిక చేస్తామని సాఫ్ట్ బాల్ ప్రెసిడెంట్ అమరేందర్ రాజు శుక్రవారం ఈ ప్రకటనలో తెలిపారు.1 జనవరి 2011 లో పుట్టిన వారు అర్హులు.ఎంపికలు స్టేడియం గ్రౌండ్ లో ఉదయం 9 గం లకు హాజరవ్వాలన్నారు.పూర్తి వివరాలకు సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు జి. రాఘవేందర్ మరియు బి.నాగరాజులను 9959016610,9959220075 లకు సంప్రదించాలన్నారు.

## చదువుల పండగ కార్యక్రమాన్ని ప్రారంభించిన నూతన సర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డి

**మద్దూరు సూర్య న్యూస్ :** నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారము విద్యార్థులకు గణితం సులభంగా నేర్చుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ కింద వేదిక్ మ్యాథ్స్ కార్య క్రమాన్ని అమలుచేయ తలపెట్టింది, కార్యక్రమాన్ని గ్రామ నూతన సర్పంచ్ రజిత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సుజాత అంజనేయులు, ప్రారంభించారు. ఈకార్యక్రమం ప్రధానోపాధ్యాయులు అంజనేయులు అద్యక్ష తన జరిగింది. కార్యక్రమంలో వేదిక్ మ్యాథ్స్ డైరెక్టర్ మురహరి గ్రామ మత్స్యసహకర సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్ నాగేష్ శ్రీనివాస్ రెడ్డి,బాల్ రాజ్, పాఠశాల ఉపాద్యయిని ఉపాధ్యాయ బృందం, విద్యార్థి విద్యార్థినీలు తది తరులు పాల్గో న్నారు.

## క్యాన్సర్ నివారణ కు హెచ్ పి వి టీకా



**మాగనూర్ సూర్య న్యూస్ :** మండలంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో శుక్రవారం మెడికల్ ఆఫీసర్ అప్రోచ్ పాషా ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలకు, ఏఎన్ఎంలకు, అంగన్వాడి కార్యకర్తలకు విచార సిబ్బందికి హెచ్ పి వి వ్యాక్సిన్ పై ట్రైనింగ్ ,అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు వయసు గల అమ్మాయిలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. హెచ్పివి (హ్యూమన్ పాపిల్లోమావైరస్) వ్యాక్సిన్ అనేది హెచ్ పి వి ఇన్ఫెక్షన్తో వచ్చే కొన్ని క్యాన్సర్లు గర్భాశయ మరియు జననేంద్రియ మొటిమలను నివారించే ఒక ముఖ్యమైన టీకాబీ ఇది వైరస్కు గురికాకముందే వేయించుకోవాలి, చాలా ప్రభావవంతంగా ఉంటుందన్నారు. భవిష్యత్తులో గర్భాశ క్యాన్సర్ రాకుండా నివారించేందుకు ఈ టీకా ను వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ పి నాని తేజస్విని, సంతోషి సూపర్వైజర్ వెంకటేష్, యాదమ్మ సిస్టర్స్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నీటి సమస్యలు పరిష్కరించిన సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని యన్మనగండ్ల గ్రామ పరిధిలోని తూక్యతాండ,సీతమ్మతాండ,కొత్త ప్లాట్ల ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు.ఈ విషయంపై వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్ తూక్యతాండ,సీతమ్మతాండలలో నూతన బోర్లను వేయించడం జరిగింది.అలాగే కొత్త ప్లాట్లలోని బోరును ప్రెస్సింగ్ క్లీన్ చేయించడం జరిగింది.నీటి సమస్యను తీర్చినందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ హన్మంతు నాయక్,మాజీ సర్పంచ్ హన్మంతు,మాజీ డిప్యూటీ సర్పంచ్ రఘువీర్,జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసికోవాలి:




**గద్వాల సూర్య న్యూస్:** ఈ నెల 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను గద్వాల జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మొదటి అదనపు జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ రవికుమార్ అన్నారు శుక్రవారం గద్వాల న్యాయస్థానంలోనీ తమ ఛాంబర్ లో అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి టి లక్ష్మితో కలిసి జాతీయ లోక్ అదాలత్ పై ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మొదటి అదనపు జిల్లా సెషన్ కోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు సత్వర న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా అందించబడతాయన్నారు గద్వాల్ లోని న్యాయస్థాన ప్రాంగణంలో ఈనెల 21న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు రాజీ పద్దతిలో కాంపౌండ్బుల్ క్రిమినల్ కేసులు,అన్ని రకాల సివిల్ కేసులు జాతీయ లోక్ అదాలత్‌లో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకుని తమ సమయాన్ని డబ్బును ఆదా చేసుకోవాలని సూచించారు.రాజీ కుదిరితే కోర్టు ఫీజులు తిరిగి చెల్లించబడతాయని పేర్కొన్నారు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు సివిల్ తగాదా కేసులు కుటుంబపరమైన కేసులు వైవాహిక జీవితం సంబంధిత కేసులు బ్యాంకు రికవరీ చెక్ బౌన్స్ కేసులు రోడ్డు ప్రమాదాలు, ఇతర కేసులపై సంబంధించిన ఇరుపక్షాల సమ్మతితో రాజీతో పరిష్కారమయ్యే కేసులన్నింటినీ పరిష్కరించడం జరుగుతుందని వివరించారు వివిధ కారణాలతో గాయపడి లోక్ అదాలత్ కు రాలేని కక్షిదారులు కూడా ఆన్లైన్లో కనిపించి మాట్లాడినా రాజీ కుదురుచడం జరుగుతుందన్నారు. జాతీయ న్యాయ సేవా సంస్థ ప్రతిష్టాత్మకంగా ఈ లోక్ అదాలత్ ను నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుకు పోయిన పెండింగ్ కేసుల భారాన్ని తగ్గించడానికి విశేష కృషి చేస్తుందన్నారు రాజీ మార్గం రాజమార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని సూచించారు. జిల్లా ప్రజలంతా తమ కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకొని శాంతియుతంగా సంతోషంగా జీవించాలని వారు కోరారు.

## ఈనెల 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం




**గద్వాల సూర్య న్యూస్:** ప్రపంచ శాంతి, సహకారం, ఐక్యత కొరకు సంకల్పంతో ఈనెల 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా రాత్రి 8 గంటలకు ఎవరి ఇళ్లలో వారు ధ్యానం చేయడానికి హార్ట్ ఫుల్ నెస్ రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ధ్యాన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు హార్ట్ఫుల్ రామచంద్రమిషన్ జోగులాంబ గద్వాల జిల్లా నిర్వాహకులు చంద్రశేఖర్ తెలిపారు. దాజి ఆధ్వర్యంలో హైదరాబాద్ సమీపంలోని కన్హ శాంతివనం కేంద్రంగా 265 దేశాలలో ధ్యాన కేంద్రాలు నడుస్తున్నాయని తెలిపారు. ఉత్తరప్రదేశ్లో 1945లో ప్రారంభమైన ధ్యాన కేంద్రాలు ప్రతి ఒక్కరు ధ్యానం చేయడానికి ఉచితంగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఒకేసారి ధ్యానం చేయడానికి వీలు కలుగుతుందని తెలిపారు. మానసిక ఆరోగ్యం, ఐక్యత, శాంతి కొరకు ప్రతి ఒక్కరు ధ్యానం చేయవచ్చని ఆయన తెలిపారు.

## 21 ఏండ్ల దళిత యువతిపై లైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి



**చిన్న చింతకుంట సూర్య న్యూస్:** మన భారతదేశానికి స్వతంత్రం వచ్చి 79 ఏళ్లు అవుతున్న నేటికీ అమ్మాయిలపై మహిళలపై లైంగిక దాడులు జరుగుతూనే ఉన్నాయి. ఆడపిల్ల మధ్య రాత్రి ఒంటిగంటకు బయటకు వెళ్లి తిరిగి ఇంటికి స్వేచ్ఛగా చేరుకున్నప్పుడే మన దేశానికి స్వతంత్రం వచ్చిందని అంటున్నాం కానీ నేటికీ స్వతంత్రం 79 సంవత్సరాలు పూర్తి అవుతున్న ఆడపిల్లలకు ఎలాంటి రక్షణ లేకుండా పోతున్నది. మహిళలపై అమ్మాయిలపై ఇలాంటి లైంగిక దాడులకు పాల్పడకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్భయ చట్టం తెచ్చిన నేటికీ ఫలితం లేకుండా పోయిందనీ అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కే గణేష్ అన్నారు ఈనెల 17న మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండల కేంద్రంలో స్థానిక ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంలో డిజె సౌండ్ సిస్టం పెట్టుకొని విజయోత్సవ ర్యాలీలో తీస్తున్న సందర్భంలో దళిత యువతని రైతు వేదిక వెనకాల ఉన్న ముళ్లపదలకు తీసుకెళ్లి లైంగిక దాడి చేయడం జరిగింది. ఈ దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని ఊరి తీయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.

## ఉపాధిహామీ చట్టంపై నిర్ణయాలు ఉపసంహరించుకోవాలీ
## 200 రోజుల వరకు పని దినాలు పెంచాలి
## మండల మైనార్టీ నాయకులు మోయిన్



చిన్నచింతకుంట సూర్య న్యూస్ : 200 రోజుల వరకు పని విధానాన్ని పెంచాలనీ మండల మైనార్టీ నాయకులు మోయిన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధిహామీ చట్టంపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెంటనే ఉపసంహరించు కావాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలు, కూలీలకు ఉపాధిహామీ పథకం జీవన ఆధారమని చెప్పారు. ఈ పథకంపై నిధులు కోతలు, పని తగ్గింపులు వంటి చర్యలు సరికాదన్నారు. పేదలకు ఉపాధి కోసం యూపీఏ ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. కాని ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చడానికి ప్రయత్నిస్తుండడం దారుణమని అన్నారు. ఈ పథకం కింద గ్రామాల్లోని కూలీలు, పేదల రోజు వారిగా పనిచేస్తూ జీవనం గడుపుతారని, ఈ చట్టంపై కోతలు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉపాధిహామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ పథకాన్ని యధావిదిగా కొనసాగించడంతోపాటు 100 రోజుల పనిదినాన్ని 200 రోజులకు పెంచాలీ కూలీ రేటు రూ.500 పెంచాలి, పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ కు భారీ షాక్....
### రాంపూర్ లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యుతూ అధ్యక్షులు రాజీనామా....
### 20 మంది బీఆర్ఎస్‌లో చేరిక....





**నర్వ సూర్య న్యూస్ :** నర్వ మండలం రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్‌కు భారీ షాక్ తగిలింది. రాంపూర్ గ్రామ మైనార్టీ అధ్యక్షుడు చిన్న బడ్ స్సా అలాగే గ్రామంలో కొందరు శుక్రవారం భారీ ఎత్తున కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీ లలిత గౌడ్, మున్నూరు నరసింహ ఆధ్వర్యంలో సుమారు 20 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాంపూర్ గ్రామ అధ్యక్షుడు మున్నూరు నర్సింహా అధ్యక్షతన జరిగిన సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు వి మహేశ్వర్ రెడ్డి, విండో వైస్ చైర్మన్ లక్ష్మన్న, మండల నాయకులు దండు అయ్యప్ప, మాజీ ఎంపీపీ వినవతి శంకర్, వెంకటేష్, అనంత్ రెడ్డి, శంకర్, వెంకటేష్, హాజరై కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## బాంసేపు కరపత్ర ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** అశ్వఫుల్ల ఖాన్ రాంప్రసాద్ బిస్మిల్లా వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రం లోని అమరవీరుల స్థూపం దగ్గర బామ్ సేఫ్ 42వ జాతీయ మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు.బామ్ సేఫ్, రాష్ట్రీయ మూల నివాసి సాంగ్ జాతీయ మహాసభలు ఒరిస్సాలోని కటక్ లో డిసెంబర్ 26 నుండి 27వ తేదీ వరకు జరగ నున్న జాతీయ మహాసభలో బాంసేపు జాతీయ అధ్యక్షులు వామన్ మేస్రామ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, తెలంగాణ బాంసేపు జనరల్ సెక్రెటరీ పట్నం చెన్నయ్య తెలిపారు. కార్యక్రమానికి నాస్తిక సమాజం ఉమ్మడి జిల్లా ఇన్చార్జి దాన గళ్ళ రవికుమార్ దళిత పాంథర్స్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు రాఘవాచారి, సెక్రెటరీ తిమ్మప్ప, అశోక్ ఉల్లా ఖాన్, స్మారక కమిటీ అధ్యక్షులు హనీఫ్, టి ఎఫ్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఖలీల్, మహిళా సంఘం నాయకురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

## యూరియా కొనుగోలుకు నూతన ఒరవడి

# 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్'




- రైతులకు ఇంటి నుంచే బుకింగ్ సౌకర్యం : మేడ్చల్ మల్కాజ్గిరిలో ఈ నెల 22 నుండి అమలు
- జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(డిసెంబర్,19):** వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో యూరియా పంపిణీలో రైతులకు ఎదురయ్యే ఇబ్బందులను పూర్తిగా తొలగించేందుకు కీలక చర్యలు తీసుకున్నారు. ఇకపై రైతులు యూరియా కొనుగోలు కోసం లైన్లలో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, ప్రత్యేకంగా రూపొందించిన 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్' ద్వారా ఇంటి వద్ద నుంచే యూరియాను బుక్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని రైతులందరికీ ఈ సౌకర్యం ఈ నెల 22వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. రైతులు ఈ 'ఫర్టిలైజర్ మొబైల్ యాప్'ను ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వినియోగదారులు తమ మొబైల్ నంబర్‌ను ఉపయోగించి సులభంగా లాగిన్ అవ్వవచ్చు. అంతేకాకుండా, జిల్లాలోని రిటైలర్ల వారీగా యూరియా బ్యాగుల ప్రస్తుత స్టాకును ఎవరైనా తనిఖీ చేసుకునే అవకాశం ఈ యాప్‌లో ఉంటుంది. యూరియా బుకింగ్‌కు పట్టా భూ యజమానులు, పట్టాదారులు, నాన్-పట్టా/ రైతులు మరియు కౌలుదారులు మాత్రమే అర్హులు. బుకింగ్‌ను ధృవీకరించడానికి, మీ పట్టా పాస్ బుక్ తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు ఒక ఓటిపి పంపబడుతుంది. బుకింగ్ విజయవంతమైన తర్వాత, రైతుల రిఫరెన్స్ కోసం ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడి రూపొందించబడుతుంది.?యూరియా కేటాయింపులో పారదర్శకత పాటించేందుకు, మీ భూమిలో నమోదు చేయబడిన సాగు విస్తీర్ణం ఆధారంగా బుక్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న యూరియా బ్యాగుల సంఖ్య స్వయంచాలకంగా నిర్ణయించబడుతుంది. పంపిణీని సమర్థవంతంగా నిర్వహించడానికి, బుకింగ్‌లు సాగు విస్తీర్ణం ప్రకారం నిర్దిష్ట విరామాలలో బహుళ విడతలుగా (స్ప్లిట్స్) విభజించబడ్డాయి. ఉదాహరణకు, 1 నుండి 5 ఎకరాలకు 2 స్ప్లిట్స్ (రెండు స్ప్లిట్స్ మధ్య 15 రోజుల వ్యవధి) మరియు 20 ఎకరాల కంటే ఎక్కువ ఉన్న వారికి 4 స్ప్లిట్స్‌లో కేటాయింపు ఉంటుంది.రైతులకు కొనుగోలులో పూర్తి స్వేచ్ఛ కల్పిస్తూ, బుక్ చేసుకున్న యూరియాను జిల్లాలోని ఏదైనా అధీకృత రిటైలర్ లేదా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నుండి కొనుగోలు చేసే అవకాశం కల్పించారు. అంతేకాకుండా, కేటాయించిన మొత్తం బుకింగ్ పరిమాణాన్ని కూడా వివిధ రిటైలర్ల నుండి పొందే సౌలభ్యం ఉంది.

**రైతులు తప్పక గమనించవలసిన అంశం:**

బుకింగ్ కేవలం 24 గంటలు మాత్రమే యాక్టివ్‌గా ఉంటుంది. ఆ తర్వాత, గడువు ముగిసిన బుకింగ్‌లలోని స్టాక్‌ను తిరిగి సిస్టమ్‌లోకి విడుదల చేస్తారు. అలాగే, సాగు ట్యాబ్‌లో భూమి విస్తీర్ణం నమోదు చేసిన తర్వాత దానిని మార్చడానికి వీలు ఉండదు. ఈ నూతన మొబైల్ యాప్‌ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ విజ్ఞప్తి చేశారు.

# పేదల ఆరోగ్యానికి పెద్దపీట

- ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ముప్ప రామారావు
- కార్మికులు -పేదల సంక్షేమమే లక్ష్యం: మాదిరెడ్డి నరేందర్ రెడ్డి




**కీసర, మేజర్ న్యూస్,(డిసెంబర్ 19)**: కార్మికులు, పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకొని, దమ్మాయిగూడలో సీఐటీయూ సేవా బాట పట్టింది. జీహెచ్ఎంసీ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈసీఐఎల్ సౌత్ కమలానగర్ పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్, నవోదయ సంక్షేమ వేదిక, సీఐటీయూ కీసర మండల కమిటీలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. దమ్మాయిగూడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్ప రామారావు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముప్ప రామారావు మాట్లాడుతూ,... పేదలు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు సీఐటీయూ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. పేద ప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం, అవసరమైన వారికి కాటరాక్ట్ ఆపరేషన్లు చేయించడం, కంటి అద్దాలు సరసమైన ధరలకు అందించడం గొప్ప సామాజిక సేవగా పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.

**సేవలకు భరోసా:**

దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, సీఐటీయూ నిర్వహిస్తున్న సేవలు పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నాయన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

**బ్రెస్ట్ క్యాన్సర్ స్కానింగ్ సెంటర్ ప్రారంభం:**

ఈ సందర్భంగా మేడ్చల్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ బీ?బ్లాక్ అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు బ్రెస్ట్ క్యాన్సర్ స్కానింగ్ మెడికల్ సెంటర్‌ను ప్రారంభించారు. మహిళలు ఎదుర్కొంటున్న ప్రధాన ఆరోగ్య సమస్యల్లో బ్రెస్ట్ క్యాన్సర్ ఒకటని, దీనిని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు ఇలాంటి పరీక్షలు అత్యంత అవసరమని పేర్కొంటూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఈగ రాజు ముదిరాజ్ కూడా సీఐటీయూ కార్యక్రమాలకు సహకారం అందిస్తామన్నారు.

**176 మందికి పరీక్షలు:**

ఈ వైద్య శిబిరంలో 176 మందికి పైగా వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కమలానగర్ ప్లానెట్ ఆప్టికల్స్ డాక్టర్లు కంటి పరీక్షలు, సాకేత్ – దమ్మాయిగూడ పద్మసాయి డెంటల్ క్లినిక్స్ డాక్టర్ నిమిలే దినేష్ దంత పరీక్షలు, నాగారం దియా స్కిన్ అండ్ హెయిర్ క్లినిక్ డాక్టర్లు చర్మ పరీక్షలు, సియాన్ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ డాక్టర్లు బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు, నాగారం సహస్ర హోమియో క్లినిక్ డాక్టర్ విశ్వనాథ రెడ్డి సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. కమలానగర్ పీపుల్స్ డయాగ్నోస్టిక్స్ ల్యాబ్ సిబ్బంది బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేయగా, 11 మంది పేదలకు ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ సిహెచ్ వరప్రసాద్, నవోదయ సంక్షేమ వేదిక అధ్యక్షురాలు శ్రీదేవి, సీఐటీయూ కార్యదర్శి బీ. నర్సింగ్ రావు, బాధ్యులు సిహెచ్ దేవిరెడ్డి, నాయకులు పురుషోత్తంరెడ్డి, కార్తీక, చింతకింది అశోక్, గడ్డం వెంకటేష్, మోత్కుపల్లి రాములమ్మ, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు బోడ యాదయ్య, గోపి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలలోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తాండూరు ఎమ్మెల్యే కుటుంబం

- మనవడికి పుట్టు వెంట్రుకలు తీయించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- అందరికీ మంచి జరుగలీ అని కోరుకున్న ఎమ్మెల్యే బుయ్యని



తాండూరు మేజర్ న్యూస్ (డిసెంబర్ 19): వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులు శుక్రవారం నాడు తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆయన సతీమణి ఐన అరుణ, కొడుకు శివకుమార్, కోడలు కావ్య, మనవడి తో పాటు వారి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తన మనవడి కీ పుట్టు వెంట్రుకలు తీయించారు ఈ సందర్భంగా తాండూరు ప్రాంతం అన్నీ రంగాలలో అభివృద్ధి జరుగా లి అని, అందరికీ మంచి జరుగాలి అని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తా..

- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 19): తాండూరు నియోజకవర్గం యాలాల మండలం ముద్దాయి పేట్ గ్రామంలో భక్తుల కొంగు బంగారంగా కొలువుదీరిన జగన్మాత రేణుక ఎల్లమ్మ తల్లి తిరుణాల్ జాతర సందర్శించిన తెలంగాణ శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు,మంగళ హారతుల తో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న మహేందర్ రెడ్డి. అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలతో కలిసి బోనం ఎత్తిన మహేందర్ రెడ్డి ఆలయ అభివృద్ధికి గతంలో తాను ఎమ్మెల్యేగా మంత్రిగా కృషి చేశానని, అలాగే ప్రస్తుతం కూడా దేవాలయం అభివృద్ధికి తన వంతుగా నిధులు ఇచ్చి భక్తుల కోసం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరుస్తామని మహేందర్ రెడ్డి తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా బాబన్న

- వడ్డే అక్కమ్మ కూతురు సరితకు చెవ్వు ఆపరేషన్ చేయించి మానవత్వం చాటిన సిటీ కేబుల్ ఎండి నరసింహారెడ్డి(బాబన్న)



తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (డిసెంబర్19): తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన వడ్డే అక్కమ్మ ,అంజి కూతురు సరిత పుట్టుకతో చెవిటి మూగ కుటుంబ సభ్యులకు ఆర్థిక స్తోమత లేక సరితకు ఆస్పత్రిలో చూపించలేక పోయారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తమ్ముడు సిటీ కేబుల్ ఎండి నరసింహారెడ్డి( బాబన్న) తన సొంత ఖర్చులతో సరితకు హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చెవుల ఆపరేషన్ చేయించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

సూర్య
www.suryaa.com
శనివారం
20 డిసెంబర్ 2025

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



**ఇటిక్యాల సూర్య న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇటిక్యాల డాక్టర్ రాధిక మేడం ఎర్రవల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఐజ స్కూల్ కి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరిపారు ఇందులో 544 మంది విద్యార్థులకు గాను 134 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరిపి చికిత్స చేయడం జరిగింది ముఖ్యంగా విద్యార్థులకు అలర్జీ, దగ్గు, పడిశం, విరోచనాలు, కడుపు నొప్పి మొదలగు చిన్నచిన్న ఆరోగ్య రుగ్మతలకు చికిత్స చేయడం జరిగింది మరియు విద్యార్థులకు హ్యాండ్ వాష్ గురించి, ఆరోగ్య విద్యను మరియు వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల గురించి మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా,, ఫైలేరియా మొదలగు దోమల నుంచి వచ్చే వ్యాధుల గురించి వివరించడం జరిగింది మరియు విద్యార్థులకు మెనూ ప్రకారం ప్రతిరోజు భోజన వసతి అందిస్తున్నామని వివరించారు మరియు డైనింగ్ హాల్, స్టోర్ రూమ్, కిచెన్ రూమ్ ని, పరిశీలించడం జరిగింది. మరియు నీటి వసతి కూడా ఆర్వో ట్యాంక్ ద్వారా విద్యార్థులకు డ్రింకింగ్ వాటర్ అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రామాంజనేయులు, సూపర్వైజర్ బాల మురళి కృష్ణ, టీచర్స్, ఇటిక్యాల ఆరోగ్య వైద్య సిబ్బంది డాక్టర్ రాధిక మేడం గారు హెల్త్ సూపర్వైజర్ శేఖర్ గారు , కొండే రు ఏఎన్ఎం నర్మదా, పరిమళ ,ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం.



**ఇటిక్యాల సూర్య న్యూస్:** గురుకల పాఠశాలలో 5వ తరగతి నుండి 9వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘీక సంక్షేను గురుకల పాఠశాల అయిజ ప్రిన్సిపాల్ రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకుల పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు 2026-2027 సం? దానికి దరఖాస్తు చేసుకోరాలని తెలిపారు. 2025, డిసెంబర్ 21 నుండి 2026 జనవరి 21 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేరుకోవాలని కోరారు. దీనికి సంబందించిన ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22న ఉదయం 11 నుంచి 1 వరకు ఉంటుంది. ఆధార్ కార్డు, కులం, ఆదాయం ధృవపత్రాలను, పాస్ పోటో విద్యార్థ సంతకం ను మీసేవా కేంద్రం ఇచ్చి దరఖాస్తు చేసుకోవాలసిందిగా తెలయజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాలనీవాసులు



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన బోడోల్లా శేషమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకున్న కాలనీవాసులు స్పందించి మానవతా దృక్పథంతో 4700 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో సిహెచ్ లక్ష్మణ్ గంధం నాగరాజు డి నాగరాజు రమేష్ శివాజీ అనిల్ సాయిబాబా డి సాయి రామాంజి శివ తదితరులున్నారు.

## సాసనూల్ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా



**ఇటిక్యాల సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా ఎర్రవల్లి మండలం సాసనూల్ గ్రామ సర్పంచ్ గా ఎంపికైన రేణుక బిసన్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహాయ సహకారాలతో గ్రామాభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రేణుక భర్త బిసన్న సర్పంచ్ మెజార్టీ 115 ఓట్లతో గెలవడం జరిగింది. సర్పంచ్ గా గెలిచిన సందర్భంగా శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియపరిచారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి
## అలంపూర్ కాంగ్రెస్ లోకి సర్పంచుల వరుస చేరికలు




**ఇటిక్యాల సూర్య న్యూస్:** ఎర్రవల్లి మండలం తిమ్మాపురం గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందిన శంకర్ నాయుడు శుక్రవారం బి ఆర్ఎస్ పార్టీని వదిలి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీచుపల్లి సర్పంచ్ బిసి రెడ్డి మరియు కొండపేట నరసింహ, రాజు,రవి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు రాజకీయాల వల్లే పార్టీ కి నష్టం

- 15-20 స్థానాలు గెలిచే అవకాశం ఉన్న కొందరి తీరు వల్ల ఓటమి
- అధిష్టానానికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తాం
- మీడియా సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి సంచలన వ్యాఖ్యలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాలతో కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలకు నష్టం జరిగిందని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నంది హిల్స్ లోని తన నివాసంలో శుక్రవారం మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే గ్రామపంచాయతీ ఎన్నికల్లో 35.09 శాతం కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లభించిందని పేర్కొన్నారు.80 స్థానాలతో పాటు మరో 15%-%20 సర్పంచ్ స్థానాలు గెలిచే అవకాశం ఉన్న సీనియర్ నాయకులమని చెప్పుకుంటున్న కొందరీ వెన్నుపోటు రాజకీయంతో ఓటమిపాలయ్యామని అసహనం వ్యక్తం చేశారు.తనపై కోపం ఉంటే ఎదురుగా నాతో చూసుకోవాలి కానీ,కార్యకర్తలపై వెన్నుపోటు రాజకీయాలు చేస్తూ రాక్షసానందం పొందడం ఏంటని ప్రశ్నించారు.సీనియర్ నాయకుల వెన్నుపోటు రాజకీయాలపై అధిష్టానానికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.నియోజకవర్గంలో 140 గ్రామపంచాయతీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 51 శాతం బీసీలకు కేటాయించి బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నామని తెలిపారు.నియోజకవర్గంలో జరిగిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలలో రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నట్లు రుజువు చేశారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించిన ప్రజలందరికీ, కష్టపడి పనిచేసిన ప్రతి నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పిసిసి సభ్యులు శంకర్ ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులుబి. కృష్ణ, పాకనాటి కృష్ణ, వెంకటయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను అవమానించడం తగదు

### - బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్



**ఆత్మకూర్ /మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలంలో సర్పంచుల సన్మాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రెండు గ్రామాల మధ్య ప్రజలను అవమానించడం తగదని ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ.. నిన్న ఆత్మకూరు మండలంలో సర్పంచుల సన్మాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రెండు గ్రామాల మధ్య వివక్షత చూయించినట్లు ఆయన తెలిపారు. ఎందుకంటే అక్కడ టిఆర్ఎస్ అభ్యర్థులు గెలిచినందుకు వివక్ష చూపించారని అన్నారు ఇది సరైన పద్ధతి కాదని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకుని అక్కడ ఉన్న వారిని ఎన్నుకోవడం రాజ్యాంగబద్ధమైన నిర్ణయం అని అలాంటి అప్పుడు ఆ రెండు గ్రామాలను సిగ్గుండాలి అని హేళన చేసి మాట్లాడటం, సరైన పద్ధతి కాదని అన్నారు. గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇద్దరూ సర్పంచులు గెలిచినప్పటికీ అప్పుడు మేము ఎలాంటి వివక్ష చూయించకుండా మేము మంచిగా చేసుకోవడం జరిగింది. ఈరోజు రాజకీయ దురుద్దేశంతో రెండు గ్రామాల ప్రజలను అవమాన పరచడం సమంజసం కాదని అన్నారు .మీరు కూడా ఇప్పుడు తిప్పడంపల్లి, బాల కిష్ట పురం ,తూంపల్లి ,ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు, వారిని కూడా ఇలానే హేళన చేస్తారా ?అని ప్రశ్నించారు .ఇది ప్రజాస్వామ్యంలో సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు.

## పోస్ట్ ఆఫీస్ లో ఆధార్ సేవలు



**ఆత్మకూరు/ మేజర్ న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ నందు ఆదర్ సేవలు కొనసాగిస్తున్నట్లు బ్రాంచ్ పోస్ట్మాస్టర్ గంగాధర్ తెలిపారు. ఆధార్ లో ఫోన్ నెంబర్ మార్పు ,పేరు మార్పు, చిరునామా మార్పు, బయోమెట్రిక్, పుట్టిన తేదీ , కొత్త ఆధార్ కార్డులు,మొదలగునవి సరైన ఆధారాలు తీసుకువచ్చినచో ఆధార్ లో సవరణ చేస్తామని ఆయన తెలిపారు. పట్టణ మరియు మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ భవాని పాల్గొన్నారు.

## మదనాపురం మండలం నూతన సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం సూర్య:** ఇటీవల జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ తరపున నిలబడి గెలుపొందిన అన్ని గ్రామాల నూతనంగా గెలుపొందిన సర్పంచులను, ఉప సర్పంచ్ లను, వార్డు సభ్యులను దేవరకద్ర మాజి శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి మదనాపురం మండలం దంతనూర్ గ్రామంలో -1 ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తల మధ్య సన్మానించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల్లోనే పల్లెల్లో ప్రజలు తీర్పు చూస్తా ఉంటే ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తుందో అర్థమవుతుంది అని అన్నారు. గెలిచిన నూతన సర్పంచులను అభినందిస్తూ సర్పంచులు గెలవడానికి కష్టపడ్డ కార్యకర్తలను గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజి జడ్పీటీసీ కృష్ణయ్య మహిళా అధ్యక్షురాలు జయంతి, మాజి మార్కెట్ చైర్మన్ శ్రవణ్ రెడ్డి , బి ఆర్ ఎస్ పార్టీమండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చిర్ల శ్రీనివాసులు ,మాజి కో ఆప్షన్ చాంద్ పాషా, యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, మదనాపురం పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, మాజి మార్కెట్ డైరెక్టర్లు సర్పంచులు, ఎంపీటీసీ లు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పెద్దమందడి, కొత్తకోట, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757